## ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు సన్మానం



పరిగి, అక్టోబర్ 27 : కర్ణాటకలోని గుర్మిట్కల్‌లో ఓ విద్యా సంస్థ ప్రారంభోత్సవానికి వెళ్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను పరిగిలో పలువురు సన్మానించారు. ఆదివారం పరిగి మీదుగా గుర్మిట్కల్ వెళ్తున్న ప్రవీణ్‌కుమార్‌ను పరిగిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్నాపూర్ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, స్వేరో ఇంటర్నేషనల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్‌పల్లి శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బసిరెడ్డి ఘనంగా సన్మానించారు.

# మెగా వైద్య శిబిరం అభినందనీయం

పెద్దేముల్, అక్టోబర్ 27 : మారుమూల గిరిజన తండా ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఓమ్లానాయక్ తండాలో గ్రామానికి చెందిన సుమిత్రా రాథోడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో తండా ప్రజలకు జనరల్ ఫిజీషియన్, చిన్న పిల్లల నిపుణులు, స్త్రీల సంబంధిత నిపుణులతో, బీపీ, షుగర్, గుండె సంబంధిత–ఈసీజీ సేవలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేయించడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా సుమిత్రా రాథోడ్‌ను, విరించి హాస్పిటల్ వైద్యులు, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ధారాసింగ్, పి.నారాయణరెడ్డి, జితేందర్ రెడ్డి , పి. మహిపాల్‌రెడ్డి, శోభమ్మ, గేమ్యానాయక్, ఉప్పరి మల్లేశం, దాసరి నర్సింహులు, కె.గోపాల్, వెంకట్‌రెడ్డి, డీవై నర్సింహులు, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్.నారాయణరెడ్డి, లొంక నర్సింహులు. కె.నర్సింహులు, సాబేర్, బాబూసింగ్, శివరాం, ముజీబ్, విరించి వైద్య బృందం డాక్టర్లు శివప్రసాద్, సాత్విక్, శ్వేత, ఉజ్వాలా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

కాగా మండల కేంద్రానికి చెందిన కోహిర్ బిచ్చయ్యను ఆదివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఆయన ఓపెన్ హార్ట్ సర్జరీ శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పరామర్శించారు.

## కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



కొడంగల్, అక్టోబర్ 27: శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. ఆదివారం స్థానిక అక్షర హైస్కూల్ ఆవరణలో కంటి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో మొత్తంగా 92 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 33 మందికి కంటి సమస్యను గుర్తించారు. వీరిని ఆసు పత్రి ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తీసుకెళ్లి కంటి శస్త్ర చికిత్సను నిర్వహించనున్నట్లు సత్యసాయి భజన మండలి సభ్యులు తెలిపారు. పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందించడంతో పాటు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కంటి వైద్యులు డా. వర్ష, డా.ఎల్‌షిబా సిబ్బంది నందినం, స్వప్న, సాక్షి, విజయ్, రాధేశ్యాంలతో పాటు శ్రీ సత్యసాయి భజన భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల అసోసియేషన్ నూతన కార్యవర్గం



తాండూరు రూరల్, అక్టోబర్ 27 : ఆరోగ్యశ్రీ ఉద్యోగుల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చట్లపల్లి మహేందర్, ఉపాధ్యక్షుడిగా అమరేందర్‌రెడ్డి, ప్రధానసకార్యదర్శిగా హరిప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా శ్రీనివాసులు, సభ్యులుగా నజీర్, హరికిరణ్, సురేశ్, సళ్లభూమారెడ్డి, అరుణజ్యోతి, సంతోష్, నవీన్, వీరయ్య, ఇందిర, సలహాదారులుగా చంద్ర, శేఖర్, ఉపేందర్, రాజేంద్రప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

## ఎంబీబీఎస్, ఉద్యోగం సాధించిన యువతులకు సన్మానం




పరిగి, అక్టోబర్ 27: పరిగి మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన ఇంటర్మీడియెట్ పూర్వ విద్యార్థిని జి.పద్మ కూతుళ్లు అరుణ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం, రజిత ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన సందర్భంగా ఆదివారం వారిని 1996–98 పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియెట్ మిత్ర బృందం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేశ్‌గౌడ్, మోయిజ్‌ఖాన్, యూసుఫ్, వేణు, ఆంజనేయులు, కృష్ణ, మోహన్, సతీశ్, సాయిలయ్య, ఎస్.మోహన్, అమృత, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి పేరుతో.. ఓలా బైక్ రైడర్ మోసం

● మధురానగర్‌లో ఫిర్యాదు చేసిన యువతి ● జూబ్లీహిల్స్ పీఎస్‌కు బదిలీ

వెంగళరావునగర్, అక్టోబర్ 27: ఓలా బైక్ ప్రయాణికురాలిని ఓ బైక్ రైడర్ ప్రేమ పేరుతో మోసగించాడు. పెండ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను వంచించాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు మధురానగర్‌లో పీఎస్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. ఆ తర్వాత జూబ్లీహిల్స్ పీఎస్‌కు బదిలీ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. వెంకటగిరి నివాసి, మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్న యువతి (23) బోరబండ రామారావునగర్ నుంచి ఇంటికి వెళ్లేందుకు ఓలా బైక్ బుక్ చేసుకుంది. ఓలా బైక్ నడిపే యుగంధర్ (23) ఆ యువతిని ప్రేమ పేరుతో ముగ్గులోకి దింపాడు. మనసిచ్చానని వెంట పడుతుండటంతో ఆ యువతి యుగంధర్ ప్రేమను అంగీకరించింది. అతడి రూమ్‌లోనే యువతిని కొంతకాలం ఉంచాడు. పెండ్లి చేసుకోవాలని పట్టుబట్టేసరికి.. తనకు ఇష్టం లేదంటూ అడ్డం తిరగాడు. అతడి ఇంటికి వెళ్లగా.. యుగంధర్ తల్లిదండ్రులు ఆమెను దూషించారు. బాధితురాలు మధురానగర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసును జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.

## ముగ్గురు పిల్లలతో కలిసి తల్లి అదృశ్యం



కిరణ్ కౌర్, ముగ్గురు పిల్లలు

హయత్‌నగర్, అక్టోబర్ 27 : ముగ్గురు పిల్లలతో కలిసి ఓ తల్లి అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నాందేడ్ మహారాష్ట్ర, గురుద్వారా, నార్సింగ్ ఘాట్, గురుద్వారా లంగర్ సాలిబ్‌కు చెందిన మార్దీప్ సింగ్ దయాసింగ్, భార్య కిరణ్ కౌర్, పిల్లలు అమన్ జిత్, జాస్మిత్, సిమ్రాన్ తో కలిసి హయత్‌నగర్‌లోని జీస్కూల్ సమీపంలో నివాసముంటున్నారు. కిరణ్ కౌర్, తన ముగ్గురు పిల్లలతో కలిసి పది రోజుల క్రితం ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయారు. ఆందోళనకు గురైన మార్దీప్ సింగ్ దయాసింగ్ వారి కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



పూడూరు, అక్టోబర్ 27: పూడూరు మండల కేంద్రంలోని హైస్కూల్ 2002–2003 సంవత్సరంలో పదో తరగతి పూర్తై పూర్వవిద్యార్థులు కుటుంబ సమేతంగా కలిసి ఓ వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం సమావేశమ య్యారు. అలనాటి తీపిగుర్తులను నెమరేసుకున్నారు.అప్పటి హెచ్‌ఎం. వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు అష్టావధాని ఎం.అంజయ్య, అబ్దుల్ రవూఫ్, నర్సింహారెడ్డి, సాయన్న, కిషన్, లక్ష్మినర్సమ్మ, నళిని, వెంకట్‌రెడ్డిలకు సన్మానించారు. ఉపాధ్యా యులు పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు.

# రెండ్రోజుల కిందటే పుట్టిన రోజు

● అంతలోనే ఆత్మహత్య ● భవనం పైనుంచి దూకిన బీటెక్ విద్యార్థి ..

బంజారాహిల్స్,అక్టోబర్ 27: అనుమానాస్పద స్థితిలో ఇంజినీరింగ్ విద్యార్థి భవనం పైనుంచి దూకి మృతి చెం దాడు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీనగర్ కాలనీలోని శ్రీసాయిరామ్ మనోర్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసముంటున్న జి.శ్రీనివాస్ రెడ్డి రియాల్టర్ కుమారుడు సాయి సుదీప్‌రెడ్డి (21) మహేంద్ర యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రోజూ అంతదూరం వెళ్లి రావ డం ఇబ్బందిగా ఉందంటూ ఇటీవల అక్కడే ఉన్న హాస్టల్‌లో చేరాడు. అయితే, హాస్టల్‌లో ఫుడ్ తనకు పడటం లేదంటూ ఇంటికి వచ్చేసిన సాయి సుదీప్‌రెడ్డి.. ఇంటి నుంచే కళాశాలకు వెళ్లి వస్తున్నాడు. ఈ నెల 24న తన జన్మదినం కావడంతో మధురానగర్‌లో తాము కొత్తగా దిగిన ఇంట్లో స్నేహితులతో కలిసి వేడుకలు చేసుకున్నాడు. రెండ్రోజుల నుంచి సాయిసుదీప్‌రెడ్డి మనస్తాపం (మూడీగా)తో ఉంటున్నాడు. స్నేహితులు మనీశ్, కుమార్ కూడా వచ్చి అతడితో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో సాయిసుదీప్ మధురానగర్‌లోని ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. గంటన్నర తర్వాత శ్రీనగర్ కాలనీలోని సాయిరామ్ మనోర్ అపార్ట్‌మెంట్స్‌లోని టెర్రాస్‌పై స్నేహితులు మనీశ్, యోగేశ్, కుమార్‌తో మాట్లాడుతున్న సాయి సుదీప్‌రెడ్డి అకస్మాత్తుగా అక్కడి నుంచి కిందకు దూకడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడిని స్నేహితులు సమీపంలోని తన్వీర్ ఆస్పత్రికి తరలించగా..అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ మేరకు తండ్రి శ్రీనివాస్‌రెడ్డి శనివారం రాత్రి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కొడుకు గత ఐదు నెలలుగా డిప్రెషన్‌లో ఉన్నట్లు అతడి స్నేహితుల ద్వారా తెలిసిందని, అతడి మృతిపై ఎవరిపై అనుమానాలు లేవని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రెండ్రోజుల కిందట ఫ్రెండ్స్‌తో కలిసి జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవడం, స్నేహితులతో మాట్లాడుతూనే కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడటం మిస్టరీగా మారింది.

# శివారుల్లో నకిలీ వైద్యుల హల్‌చల్

### తనిఖీల్లో బయటపడ్డ నకిలీ డాక్టర్ల లీలలు

బోడుప్పల్, అక్టోబర్ 27: వైద్య అర్హతలు లేకున్నా.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యుల గుట్టురట్టు చేశారు తెలంగాణ వైద్య మండలి అధికారులు. నగర శివారు ప్రాంతాలైన బోడుప్పల్, పీర్జాదిగూడలోని పలు దవాఖానలపై వైద్యమండలి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నకిలీ వైద్యులను ప్రోత్సహిస్తున్న క్వాలిఫైడ్ వైద్యులపై టీజీఎంసీ చైర్మన్ డాక్టర్ మహేశ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోడుప్పల్‌లోని ఆర్‌బీఎం దవాఖానలో అనస్థిషియా (మత్తు) డాక్టర్, కార్డియాలజీ (గుండె)డాక్టర్‌గా చెలామణి అవుతున్న డాక్టరు సుదర్శన్‌రావు గుండె స్కానింగ్‌తో పాటు యాంజియోగ్రామ్ చేసి.. గుండెకు స్టంట్లు సైతం వేస్తున్నారని తనిఖీలు నిర్వహించిన వైద్య బృందం తెలిపింది. డాక్టర్ సుదర్శన్‌రావుకు సంబంధించిన ఎలాంటి సర్టిఫికెట్స్ దవాఖానలో లేకపోవడం గమనార్హం. అదేవిధంగా.. విజయసెంటర్ హెల్త్ క్లినిక్ అనుమతిని డాక్టర్ వంశీ పేరిట తీసుకుని.. హోమియోపతి వైద్యుడు డాక్టర్ శంకర్ వైద్యం చేస్తున్నట్లు విచారణలో తేలిందని వైద్యాధికారులు తెలిపారు. పీర్జాదిగూడ బుద్ధానగర్ మహాలక్ష్మి క్లినిక్‌లో డాక్టర్ రుషికేష్ పేరిట అనుమతి తీసుకుని.. నకిలీ వైద్యుడు సత్యనారాయణ ప్రాక్టీస్ చేస్తున్నట్లు తెలిపారు. హ్యాప్పీ చిల్డ్రన్స్ క్లినిక్ నిర్వహిస్తున్న డాక్టర్ పరమేశ్ మరో నకిలీ వైద్యుడు మహేశ్‌కుమార్‌తో కలిసి సెంటర్‌ను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వైద్యమండలి బృందం డాక్టర్లు సుకేష్ కుమార్, ప్రతిభాలక్ష్మి పత్రిక ప్రకటన విడుదల చేశారు. నకిలీ వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ మేడ్చల్ అధికారిని ఆదేశాలు జారీ చేసినట్టు వైద్యాధికారులు తెలిపారు.

## కీళ్ల మార్పిడి చికిత్సలపై అవగాహన

బంజారాహిల్స్, అక్టోబర్ 27: కీళ్ల మార్పిడి శస్త్ర చికత్సలో అందుబాటులోకి వచ్చిన నూతన విధానాలు, ఇంప్లాంట్స్‌పై అవగాహన కల్పించేందుకు ప్లస్ ఆర్థోపెడిక్, ప్లస్ ఎడ్యుకేషన్ సంస్థల ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని పార్క్‌హయత్ హోటల్‌లో నిర్వహించిన రెండురోజుల సదస్సు ఆదివారంతో ముగిసింది.

ప్రముఖ రోబోటిక్ జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్, కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డా. గురువారెడ్డి మాట్లాడుతూ కీళ్ల మార్పిడిలో సిరామిక్ ఇంప్లాంట్స్ వినియోగించడం వల్ల రోగికి ఇన్‌ఫెక్షన్ల సమస్యలు తగ్గడంతో పాటు ఎక్కువరోజులు పనిచేసే అవకాశం ఉందన్నారు. ఈ సదస్సులో దేశంలోని పలువురు ప్రముఖ వైద్యులతో పాటు జర్మనీ, స్విట్జర్లాండ్,మలేషియా, శ్రీలంక దేశాలకు చెందిన నిపుణులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో చెన్నయ్ సిన్స్ ఆస్పత్రి వైద్యుడు డా.సూర్యనారాయణ, డా. అఖిల్ దాడి. డా. అవతార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను పెండ్లి చేసుకోకుంటే చంపేస్తా..

జూనియర్ ఆర్టిస్టు మహిళకు వేధింపులు

ఆరు రోజులు యాక్టింగ్ చేయించి డబ్బు చెల్లించకుండా మోసం

రెమ్యూనరేషన్ అడిగితే రాత్రికి రమ్మంటున్న కామాంధుడు

మధురానగర్ పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు

వెంగళరావునగర్, అక్టోబర్ 27: నన్ను పెండ్లి చేసుకోకుంటే చంపేస్తా.. నీ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టి వైరల్ చేస్తానంటూ జూనియర్ ఆర్టిస్టయిన మహిళను వేధింపులకు గురిచేశాడు ఓ కామాంధుడు. ఆరు రోజులు యాక్టింగ్ చేయించి.. డబ్బు చెల్లించకుండా మోసం చేశాడు. రెమ్యూనరేషన్ అడిగితే రాత్రికి వచ్చి కోరిక తీర్చాలంటూ ఆ కామాంధుడు వేధింపులకు గురిచేశాడు. బాధితురాలు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. యాదగిరినగర్‌లో నివాసముండే మహిళ (45) సినీ పరిశ్రమలో డబ్బింగ్, సైడ్ ఆర్టిస్టుగా పనిచేస్తున్నది. ఈ క్రమంలో యూసుఫ్‌గూడకు చెందిన కాళిదాసు పరిచయమయ్యాడు. యాక్టింగ్‌కు సంబంధించిన పని ఉన్నదని కాళిదాసు చెప్పడంతో.. ఆరు రోజుల పాటు యాక్టింగ్ చేసింది. అయితే, కాళిదాసు పేమెంట్ చెల్లించకపోగా.. తన కోరిక తీర్చాలని ఆమెను వేధించసాగాడు. తనను పెండ్లి చేసుకోకుంటే చంపేస్తానని.. ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టి వైరల్ చేస్తానని భయపెట్టాడు. దీంతో బాధితురాలు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కాళిదాసుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురి అరెస్టు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 27: నిషేధిత గంజాయి సేవిస్తున్న ముగ్గురిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. రాజేంద్రనగర్ ఎస్‌ఓటీ, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఆదివారం కాటేదాన్‌లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి 200 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బహదూర్‌పురకు చెందిన షేక్ ముష్రఫ్ యాసీన్ (23), కాటేదాన్‌కు చెందిన ఇజ్రాయెల్ అన్సారీ(20), మంజూర్ మహ్ఫూజ్ సయ్యద్(35) కాటేదాన్ ప్రాంతంలోని కూలీల అడ్డాలపై కూర్చొని గంజాయి సేవిస్తున్నారు. వీరిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా 200 గ్రాముల గంజాయి లభించింది. వీరు జార్కండ్ నుంచి గంజాయిని తీసుకువస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## హెచ్‌ఎం ఉస్మాన్‌అలీకి అబ్దుల్ కలాం అవార్డు



పరిగి, అక్టోబర్ 27: పరిగి మండలం మిట్టకోడూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.డి.ఉస్మాన్‌అలీ ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఏడో తెలంగాణ రాష్ట్ర సదస్సులో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతులమీదుగా ఏపీజే డాక్టర్ అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు అందుకున్నారు. తనకు అవార్డు అందించిన రాధాకృష్ణ, సెలక్షన్ కమిటీకి ఉస్మాన్‌అలీ కృతజ్ఞతలు తెలిపారు.

## అలుపెరుగని పోరాట యోధుడు ఓంకార్



ఓంకార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వికారాబాద్, అక్టోబర్ 27 :జిల్లా కేంద్రంలోని మారుతి నగర్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వనం సుధాకర్ మాట్లాడుతూ ఓంకార్ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 17 నుంచి 31 వరకు ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై సభలు సదస్సులు జరుగుతున్న సందర్భంగా వికారాబాద్‌లో ఓంకార్ వర్ధంతిని జరుపుకొంటున్నామన్నారు. విలువలతో కూడిన ప్రజా జీవితాన్ని గడిపి కష్టజీవులకు కావలసిన అవసరాలైన భూమి, భుక్తి, ఉపాధి విద్య, వైద్యం తదితర సౌకర్యాలు కల్పించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మద్ది కాయల ఓంకార్ అని కొనియాడారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కమిటీ సభ్యులు పట్నం నర్సింహులు, రూప్లీ నాయక్, సీహెచ్ అనంతమ్మ, సభ్యులు హరిత, గోపాల్ పాల్గొన్నారు.

# వాట్సాప్‌లో ట్రేడింగ్ గ్రూప్

రూ.51 లక్షలు కాజేసిన సైబర్ ఛీటర్స్

సిటీబ్యూరో, అక్టోబర్ 27 (నమసే తెలంగాణ): ట్రేడింగ్ పేరుతో ప్రైవేట్ ఉద్యోగికి సైబర్‌నేరగాళ్లు రూ. 51 లక్షలు బురిడి కొట్టించారు. వాట్సాప్‌లో ఏ 630 వైఎస్ఐఎల్ అఫిషియల్ మెంబర్ ఎక్ఛేంజ్ పేరుతో గ్రూప్‌ను ఏర్పాటు చేసి అందులో బాధితుడి నంబర్‌ను యాడ్ చేశారు. అందులో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ నంటూ ఆ గ్రూప్‌లో చర్చిస్తూ తమ గ్రూప్ నిపుణులతో కూడి మార్కెట్ అని, అత్యధిక లాభాలు తెప్పించేందుకు తగిన సూచనలు సలహాలు ఇస్తారంటూ నమ్మించారు. ఐపీఏఓల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే యెస్‌ప్రా పేరుతో యాప్‌ను బాధితులకు డౌన్‌లోడ్ చేయించారు.

షేర్స్‌లో పెట్టుబడులంటూ రూ. 51.31 లక్షలు పెట్టుబడి పెట్టించి మోసం చేశారు. యాప్‌లో స్క్రీన్‌పై అధిక లాభాలు కన్పిస్తూ, బాధితులకు విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకుండా చేశారు. సైబర్‌నేరగాళ్లు బాధితుడిని మోసం చేయడంతో సీసీఎస్ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చైన్ స్నాచర్ అరెస్టు

ఉప్పల్, అక్టోబర్ 27: మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ చేసిన కేసును నాచారం పోలీసులు ఛేదించారు. ఈ మేరకు పశ్చిమ బెంగాల్‌కు చెందిన సాగర్ పండిత్ (21)ను అదుపులోకి తీసుకొని, 13 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నాచారం రోడ్డు నంబర్ 15లో టీ స్టాల్‌ను నిర్వహిస్తున్న కనకవ్వ మెడలో నుంచి అక్టోబర్ 10న బంగారు గొలుసు లాక్కెళ్లాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

## ప్రయాణికుడి ల్యాప్‌టాప్ చోరీ

వెంగళరావునగర్, అక్టోబర్ 27 :ట్రావెల్స్ బస్సులో ప్రయాణికుడి ల్యాప్‌టాప్ చోరీకి గురైన ఘటనపై మధురానగర్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది.

పోలీసుల వివరాల ప్రకారం.. కడపకు చెందిన ఉదయ్ కిరణ్ ఓల్డ్ అల్వాల్‌లో ఉంటూ ఉద్యోగం చేసుకునేవారు. హైదరాబాద్ వెళ్లేందుకు కడపలో ఏ.ఆర్.బి. సి.వి. ఆర్. ట్రావెల్స్ బస్సు ఎక్కా రు. ఈనెల 25వ తేదీ రాత్రి కడపలోని చెన్నూరు నుంచి ట్రావెల్స్ బస్సు ఎక్కి ఎస్‌ఆర్ నగర్ మెట్రో స్టేషన్ వద్ద ఉదయం దిగారు. తనతో పాటు తెచ్చుకున్న ల్యాప్‌టాప్ కనిపించకపోవడంతో..చోరీకి గురైందని గ్రహించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333093.

NT-98842

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT :: HYDERABAD
F.C.A.NO. 195 OF 2024

BETWEEN: -
Mrs. Harini K.K. ...Appellant
A N D
Prasanth Kumar Vatti ...Respondent

NOTICE OF INTIMATION
BY THE ORDER OF HON'BLE HIGH COURT OF TELANGANA

To,
Sri. Prasanth Kumar Vatti S/o Venkat Reddy Vatti

Please take notice that my client Mrs Harini filed appeal before the Hon'ble High Court vide FCA No: 195 of 2024 challenging the order of trial court in FCOP No: 2536 of 2018 on the file of Hon'ble Family Court Judge at L.B.Nagar, Ranga Reddy District.

Therefore, it is informing you that FCA No: 195 of 2024 posted on **19-12-2024** on the file of Hon'ble High Court of Telangana at Hyderabad for your appearance, either personally or through an advocate without fail.Hence, this notice of intimation.

Sd/-
PAVAN KUMAR PUJARI
// COUNSEL FOR APPELLANT ON RECORD //
Mbl.No: 9247786246

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు

ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962